ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 23.03.2025 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. వికసిత్ భారత్ లక్ష్యాలను వచ్చే పాతికేళ్ళలో సాధించడానికి ఆర్థిక సంఘం పథకాలను రూపొందిస్తోందని - కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.
2. ఎన్నికల ప్రక్రియను బలోపేతం చేసేందుకు రాజకీయ పార్టీలతో - క్షేత్రస్థాయి సమావేశాలు జరుగుతున్నాయని ఎన్నికల కమిషన్ తెలిపింది.
3. భారత్ - అభివృద్ధి దిశగా ఎనలేని కృషి చేస్తోందని, ప్రపంచ ఆర్థిక శక్తి కేంద్రంగా మారడానికి కీలక దశలో ఉందని నీతి ఆయోగ్ ఉపాధ్యాక్షులు సుమన్ బేరీ అన్నారు.
4. కోల్ కతా లోని ఈడెన్ గార్డెన్స్ గత రాత్రి జరిగిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఐపీఎల్ టీ20 ప్రారంభ మ్యాచ్‌లో - రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, కోల్‌కతా నైట్ రైడర్స్ ను 7 వికెట్ల తేడాతో ఓడించింది.

------------------

**SITHARAMAN CHENNAI CITIZEN FORUM**

రాబోయే 25 సంవత్సరాలలో వికసిత్ భారత్ లక్ష్యాలను సాధించడానికి ఆర్థిక సంఘం పథకాలను రూపొందిస్తోందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. నిన్న చెన్నైలో జరిగిన చెన్నై సిటిజన్ ఫోరంలో మాట్లాడుతూ మంత్రి... ఇందులో ప్రకృతి వైపరీత్యాల అంశాలను కూడా పరిశీలిస్తున్నామని చెప్పారు. అమెరికా నుండి ఓపెన్ టారిఫ్ పాలసీ వంటి సవాళ్లు ఉన్నాయని అన్నారు.

ఉక్రెయిన్ యుద్ధం, చైనా వాణిజ్యం, అంతర్జాతీయ హెచ్చుతగ్గులు వంటి అంశాలను కూడా మంత్రి ప్రస్తావించారు. ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ కార్యక్రమం - యువత సవాళ్లను ఎదుర్కొనేందుకు సన్నద్ధం చేయడానికి శిక్షణ ఇస్తుందని మంత్రి చెప్పారు. అన్ని జిల్లాల్లో డే కేర్ క్యాన్సర్ కేంద్రాలు ఏర్పాటు చేస్తారని, వ్యవసాయ రంగంలో మార్పులు తీసుకురావల్సిన అవసరం ఉందని, 112 జిల్లాలను అభివృద్ధి చేయడానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి చెప్పారు. 109 వెనుకబడిన జిల్లాల్లో వ్యవసాయ ఉత్పత్తి పెరగాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కోరుకుంటున్నారని మంత్రి అన్నారు. కృత్రిమ మేధస్సు ఆవిష్కరణలకు కూడా ప్రాముఖ్యత ఇస్తున్నట్లు సీతారామన్ తెలిపారు. జన్ ధన్ యోజన ద్వారా 12 లక్షల మంది లబ్ధి పొందారని, 89 లక్షల కుటుంబాలకు కొత్త మంచి నీటి కనెక్షన్లు ఇచ్చారని, 41 లక్షల మంది సబ్సిడీ గ్యాస్ సిలిండర్ కనెక్షన్ పొందారని మంత్రి చెప్పారు. సగటున 40 నుండి 60 రూపాయల వరకు జనరిక్ మందులు అందుబాటులో ఉన్నాయని, దీనివల్ల పెద్ద ఎత్తున ప్రజలు ప్రయోజనం పొందారని అన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద 79 లక్షల కుటుంబాలు ప్రయోజనం పొందాయని తెలిపారు. గత పదేళ్లలో 4 వేల 100 కి.మీ జాతీయ రహదారిని ఆధునీకరించామని, 1333 కొత్త రైలు ట్రాక్ లు వేశామని, 2 వేల 242 రైల్వే నెట్‌వర్క్ ను విద్యుదీకరించామని మంత్రి తెలియజేశారు.

**NSD**

-------------------

**EC MEETINGS**

ఎన్నికల ప్రక్రియను బలోపేతం చేసేందుకు రాజకీయ పార్టీలతో ఈఆర్ఓ, డీఈఓ, సీఈఓ స్థాయిల్లో క్షేత్రస్థాయి సమావేశాలు జరుగుతున్నాయని ఎన్నికల కమిషన్ తెలిపింది. దేశవ్యాప్తంగా మొత్తం 4 వేల 123 మంది ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్

అధికారులు, ఈఆర్‌ఓలు తమ అసెంబ్లీ నియోజకవర్గాల్లో పెండింగ్‌లో ఉన్న పోలింగ్ బూత్ స్థాయి సమస్యలను పరిష్కరించడానికి అఖిలపక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారు. 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 788 మంది జిల్లా ఎన్నికల అధికారులు, 36 మంది ప్రధాన ఎన్నికల అధికారులు కూడా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ఇటువంటి సమావేశాలను నిర్వహించాలని ఆదేశించారు. జాతీయ, రాష్ట్ర స్థాయి రాజకీయ పార్టీల క్రియాశీల భాగస్వామ్యంతో ఈ సమావేశాలు ఇప్పటికే ప్రారంభమయ్యాయని ఎన్నికల సంఘం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నెల 31 నాటికి దేశవ్యాప్తంగా ఈ సమావేశాలు పూర్తవుతాయి. పెండింగ్‌లో ఉన్న ఏదైనా సమస్యను సకాలంలో పరిష్కరించడానికి ఎన్నికల అధికారులతో క్షేత్రస్థాయి సమావేశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎన్నికల కమిషన్ అన్ని జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేసింది.

**NSD**

-------------------

**PIYUSH GOYAL START UP FESTIVAL**

కొత్త ఆవిష్కరణలు, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగంతో  దేశంలోని అవసరాలకు అంకుర పరిశ్రమలు ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్ అన్నారు. నిన్న వేజల్పూర్ లో నిర్వహించిన అంకుర పరిశ్రమ కార్యక్రమం రెండవ ఎడిషన్ లో మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణంలో అంకుర పరిశ్రమలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. దేశంలోని అంకుర పరిశ్రమలను ప్రోత్సహించేందుకు నరేంద్ర మోదీ ప్రభుత్వం “ఫండ్ ఆఫ్ ఫండ్స్” అనే కార్యక్రమాన్ని చేపట్టిందని పేర్కొన్నారు. వేజల్పూర్ స్టార్ట్ అప్ ఫెస్టివల్ ను ప్రశంసిస్తూ మంత్రి.. దేశంలోని అంకుర పరిశ్రమల అభివృద్ధినీ ఈ

కార్యక్రమాలు ప్రతిభింబిస్తాయని దేశవ్యాప్తంగా అంకుర పరిశ్రమ వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు ఈ కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. వెజల్పూర్ ఎమ్మెల్యే అమిత్ ఠాకూర్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో వెయ్యికి  పైగా స్టార్టప్ లు పాల్గొన్నాయి.

**NSD**

-------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

-----------------------

**NITI AAYOG**

భారత్ - అభివృద్ధి దిశగా ఎనలేని  కృషి చేస్తోందని , ప్రపంచ ఆర్థిక శక్తి కేంద్రంగా మారడానికి కీలక దశలో ఉందని నీతి ఆయోగ్ ఉపాధ్యాక్షులు సుమన్ బేరీ అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన 31వ లాల్ బహదూర్ శాస్త్రి స్మారక ఉపన్యాసంలో మాట్లాడుతూ బేరి.. అభివృద్ది విధాన రూపకల్పనలో నీతి ఆయోగ్ పాత్రను వివరించారు.  రాష్ట్రాల కీలక సామాజిక-ఆర్థిక అభివృద్ధిపై దృష్టి సారించిన రాష్ట్ర నీతి వర్క్ షాప్ సిరీస్‌ను ఆ సంస్థ ప్రారంభించిందని తెలియజేశారు. మత్స్య సంపద, సరిహద్దు భద్రత కృత్రిమ మేధస్సు వంటి అంశాల గురించి చెప్తూ... 30 కి పైగా వర్క్ షాప్‌లు నిర్వహించారని అన్నారు. నీతి ఆయోగ్ మునుపటి ప్రణాళికా సంఘం కంటే భిన్నంగా రాష్ట్రాలతో వ్యవహరిస్తుందని చెప్పారు. డబ్బుతో కాకుండా ఆలోచనలతో వివిధ రాష్ట్రాలతో జవాబుదారీతనంతో ఉండాలని బేరీ చెప్పారు.

**NSD**

-------------------

**WEATHER**

తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ,జనగాం జిల్లాల్లో ఈరోజు ఈదురుగాలులతో వడగండ్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది. రానున్న మూడు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ శాఖ తెలిపింది.

**PN**

-------------------

**REV. NT.IPL**

కోల్ కతా లోని ఈడెన్ గార్డెన్స్ గత రాత్రి జరిగిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఐపీఎల్ టీ20 ప్రారంభ మ్యాచ్‌లో - రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, కోల్‌కతా నైట్ రైడర్స్ ను 7 వికెట్ల తేడాతో ఓడించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన కెకెఆర్ - నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 174 పరుగులు చేసింది. కెప్టెన్ అజింక్య రహానే 56 పరుగులు చేయగా, ఓపెనర్ సునీల్ నరైన్ 44 పరుగులు చేశాడు. ఆర్‌సిబి తరఫున కృనాల్ పాండ్యా 3, జోష్ హాజిల్‌వుడ్ 2 వికెట్లు తీశారు. లక్ష్య ఛేదనలో ఆర్సీబీ జట్టు 16.2 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 177 పరుగులు చేసింది. జట్టులోని విరాట్ కోహ్లీ, ఫిలిప్ సాల్ట్ భాగస్వామ్యంలో 95 పరుగుల భారీ స్కోర్ చేశారు. కోహ్లీ 59 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.

ఇదిలా ఉండగా హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఈ రోజు సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ తో తలపడుతుంది. ఈ మ్యాచ్ మధ్యాహ్నం 3 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. ఈ రోజు చెన్నైలోని

ఎంఏ చిదంబరం స్టేడియంలో జరిగే మరోక మ్యాచ్‌లో - చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ తో సాయంత్రం 7 గంటల 30 నిషాలకు తలపడుతుంది.

**NSD**

-------------------

**KHELO INDIA PAARA GAMES**

న్యూ ఢిల్లీ లో జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరుగుతున్న ఖేలో ఇండియా పారా గేమ్స్ 2025 లో మూడవ రోజు క్రీడాకారుల మధ్య గట్టి పోటీ నెలకొంది. దేశ వ్యాప్తంగా క్రీడాకారులు తమ నైపుణాలను ప్రదర్శిస్తున్నారు. మహిళల జావెలిన్ త్రో f 33/ f 34 విభాగంలో భాగ్యశ్రీ బంగారు పతకాన్ని సాధించగా, దీపికా రాణి రజిత పతకాన్ని, అక్షయ కాంస్య పతకాన్ని సాధించారు. పురుషుల డిస్కస్ త్రో ఎఫ్ 56 విభాగంలో బర్భద్ర సింగ్ బంగారు పతకాన్ని సాధించగా, ఆదేశ్ భతి రజిత పతకాన్ని రామానుజ్ కుమార్ కాంశ్య పతకాన్ని సాధించారు.

**NSD**

-------------------

**ఎండ్**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి ఈ మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

---------------------

**KGS** **EP I**
**22.3.25**
**EC MEETINGS**

Election Commission today said grassroot level meetings with political parties are underway at ERO, DEO, and CEO levels. A total of four thousand 123 Electoral Rregistration Officers, EROs across the country are

holding all-party meetings to resolve any pending polling booth level issues in their Assembly Constituencies. All 788 District Election Officers and 36 Chief Electoral Officers of all 28 States and 8 UTs have also been directed to hold such meetings to resolve any pending issues. The Commission said in a statement that these meetings have already started with the active participation of national and state level political parties. All such meetings will be completed in the entire country by 31st of March.

This grassroots-level engagement has been welcomed by political parties, with their active and enthusiastic participation in meetings across assembly constituencies, districts, and states and UTs. The Commission has appealed to all the national and state political parties to avail this grassroot level engagement with electoral authorities for resolving any pending issue in a time-bound manner.

**<><>Suparna/1937 hrs**

**KGS:MS EP-I 22.03.2025**

**SITHARAMAN CHENNAI CITIZEN FORUM**

Union Minister for Finance Nirmala Sitharaman has said that the finance commission has been formulating schemes to achieve targets of Vikshit Bharat in the next 25 years. Speaking at the Chennai citizen Forum in Chennai today, she informed that natural disaster aspects are also being looked at. Ms. Nirmala Sitaraman said that there are external challenges like a open policy of tariff from US. She also listed Ukraine war, Chinese trade and international fluctuations, among other issues. She said that PM's internship programme will train the youth to equip them to meet the challenges. She said that day care cancer centres will be set up in all the districts. The Finance Minister said that agriculture sector also needs to be transformed. She said that 112 aspirational districts are being given priority to be developed. The human indices have been identified in these districts.

She said that Prime minister Narendra Modi wished that agricultural production should be increased in 109 backward districts. Ms. Sitaraman told that artificial intelligence science and innovation are also given importance. The finance Minister said that in the past ten years, Tamilnadu has benefited in many ways and listed out the various schemes. She said that 12 lakh people benefited through Jan dhan Yojana Yojana, 89 lakh families were given new water connection, 41 lakh people were beneficiaries of subsidized gas cylinder connection. The finance minister said that Generic drugs on an average of 40 to 60 Rs were available benefitting people at large. She informed that under the Ayushman Bharat scheme, 79 lakh families were benefitted. She said that 4100 km national

highway were modernized in the past ten years. She also said that 1333 new rail tracks were laid and 2242 railway network were electrifed. The finance minister said that 54 km of metro rail was alsooperationalised.

**<><><>JOY/CHENNAI/MAIL/1956 HRS**

**BAIG: KAMAL NP I**
**22.3.25**
**NITI AAYOG**

NITI Aayog Vice Chairman Suman Bery stated today that India is reshaping its development paradigm and is at a crucial juncture, poised to become a global economic powerhouse.

Speaking at the 31st Lal Bahadur Shastri Memorial Lecture in New Delhi, he discussed aspects of competitive and cooperative federalism.

Mr. Bery highlighted NITI Aayog's role in policy-making and informed that the organization has launched a State NITI Workshop series focused on key socio-economic development of the states. Over 30 workshops have been conducted, covering topics such as fisheries, border security, and artificial intelligence. He emphasized that NITI Aayog engages with states differently from the erstwhile Planning Commission. Mr Bery He also emphasized the need to establish accountability with different states with ideas rather than money.

**<><>Bhanu/2234 hrs**

**BAIG NP-II 22.03.2025**
**REV. NT.IPL**

In the inaugural match of Indian Premeir League,IPL T20, Royal Challengers Bengaluru defeated Kolkata Knight Riders by 7 wickets at Eden Gardens in Kolkata tonight.

Put into bat first, KKR scored 174 for 8 in stipulated 20 overs. Skipper Ajinkya Rahane made highest 56 runs, while opener Sunil Narine also contributed with 44 runs. For RCB, Krunal Pandya bagged 3 and Josh Hazlewood picked up 2 wickets.

In reply, RCB overhauled the target in 17th, riding on 95 run opening partnership between Virat Kohli and Philip Salt. Chase master Kohli remained not out on 59.

Tomorrow, Sunrisers Hyderabad will take on Rajasthan Royals at Rajiv Gandhi International Stadium in Hyderabad. The match will begin at 3:30 PM Indian Time. In another clash of the day, Chennai Super Kings will face Mumbai Indians at MA Chidambaram Stadium in Chennai from 07:30 PM.

**<><>CHIRAG/NET/2302 HRS**

**KGS:MS EP-I 22.03.2025**

**PIYUSH GOYAL START UP FESTIVAL**

Union Minister of Industries Piyush Goyal urged startups to prioritize the needs of society and the country while adopting new ideas and innovation.

Addressing the second edition of Vejalpur Startup Festival in Ahmedabad today, the Minister underlined the pivotal role of start ups in achieving the vision of a Developed India.

Mr Goyal highlighted a series of initiatives taken by Modi government such as 'fund of funds' to support start ups in the country.

**(S/B- PIYUSH GOYAL)**

Praising the initiative of Vejalpur Start up festival, the Minister said such programmes set an example for the nation and need to be replicated across the country to foster a thriving startup ecosystem in the country.

**(S/B- PIYUSH GOYAL)**

Lauding the entrepreneur spirit and expanding start up network in Gujarat , the minister emphasised the contribution of start ups in offering employment to youths and finding innovative solutions to societal problems. The Minister also urged the investors and mentors to invest in start ups in order to strengthen the start up ecosystem in the country.

The event which was organised by Vejalpur MLA Amit Thakar witnessed participation from over 1,000 startups.

**<><><>APARNA KHUNT/AHMEDABAD/MAIL/1806 HRS**